
...అజంతా...
వయ్యారి భామ
డైరెక్టర్... పి. సుబ్బారావు...
PRASAD

అజంతా

# వయ్యారి భామ

-: నటీనటులు :-

| | | |
|---|---|---|
| యస్. వరలక్ష్మి | ... ... | నాగేశ్వరరావు |
| సులోచనాదేవి | ... ... | సి. యస్. ఆర్. |
| సురభికమల | ... ... | కోడూరి అచ్చయ్య |
| విజయ | ... ... | రావులపల్లి |
| గంగారత్నం | ... ... | వంగర |
| అన్నపూర్ణ | ... ... | ఈశ్వర్లాల్ |
| సరస్వతమ్మ | ... ... | సీతారామయ్య |
| చిట్టి | ... ... | యజ్ఞప్రసాద్ |
| సీతారత్నం | ... ... | ప్రభల |
| కళ | ... ... | బసవరాజు |
| పాప | ... ... | తాతాచారి |

వగైరా

డిస్ట్రిబ్యూటర్సు: అజంతా ఫిలిమ్సు,
విజయవాడ - 2.



# ★ వయ్యారి భామ ★

—: కథా సంగ్రహము :—

అనగనగా ఒక ఊరు. ఆఊళ్లో చంద్రియ్య అనే అందమైన కుర్రవాడుండేవాడు. పుటకతోనే చంద్రయ్యకొక తమాషా అలవాటుంది ఎప్పుడూ కన్నుగీటుతూ వుంటాడు. తెలియనివాళ్లు "ఇదేమిటి నన్నుజూచి కన్నుగొడుతున్నాడని" నివ్వెరపోయేవారు.

ఆ వూరి ఆడవాళ్ళు చంద్రయ్య కంటికలవాటును అపార్థం చేసుకున్నారు. ఒకనాడు కాంతమ్మఆనే గడుసుది దార్నెపోతున్న చంద్రయ్య తండ్రిని నిలవేసి దులిపేసింది. చంద్రయ్య నాన్న క్రోధం పట్టలేక చిన్నగా ఇంటికొచ్చి కొడుకును నోటికొచ్చినట్లల్లా తిడతాడు. చంద్రయ్యకు అరికాలిమంట నెత్తికెక్కి ఆవూరిమీదనే అలిగి ఆవూళ్లోనే వుండనంటూ వెళ్ళిపోతా డెక్కడికో.

పోగాపోగా చంద్రయ్య ఒక మఱ్ఱిచెట్టుదాపుకు చేర్తాడు. దూరాన యెవరో సిపాయిమామయ్య వస్తున్నట్లుంటే చూచి చెట్టుమీదికెక్కి నక్కుతాడు ఆ సిపాయిమామయ్య మెల్లగా చెట్టునీడకుజేరి చతికిలబడి అమ్మయ్యా అని అవలిస్తూ చుట్టూపారజూచి, ఎవరూ లేరని ధైర్యం తెచ్చుకొని తనలో తానే వయ్యారిభామ అనే మాయారాణి వృత్తాంతమంతా వల్లించటం చెట్టుపైనుండి వింటున్న చంద్రయ్యకు వీడెవడోకాని వెర్రిబాగులవాడని తేలిపోయింది. వెంటనే క్రిందికిదూకి సిపాయిమామయ్య సరసనజేరి ఆ వయ్యారిభామ విషయమంతా సాంతం తెలుసుకుంటాడు.

"ఏడుసముద్రాల అవతల ఒక ద్వీపంలో ఆ వయ్యారిభామ వుందని. ఆమెవద్ద ఒక గారుడమణి వుందని, దాని ప్రభావంతో ఏదికావాలన్నా తప్పక నెరవేరుతుందనీ, ఆ విషయం రాజుగారికిచెప్తే అర్ధరాజ్యమిచ్చి ఆయన ఏకైక పుత్రికారత్నాన్ని సుధనిచ్చి పెళ్లిచేస్తాడనీ చెబుతాడు.

ఈకథంతాజెప్పి సిపాయి కిల్లికిలగాపడి "నేను చచ్చిపోయా" నంటాడు ఎందుకంటే వయ్యారిభామ సంగతి ఎవరికన్నా చెప్తే తలపగిలి చస్తాడని శాపంవుందట." పాపం అయితే ఇల్లాగేచచ్చిపడుండు. నేను సంజీవిదెచ్చి నిన్ను బ్రతికిస్తానని చెప్పి చంద్రయ్య గుఱ్ఱమెక్కి రాజుగారి దగ్గరకు బయలుదేరిపోతాడు.

ఆరాజుగారికి మాయలు మంత్రాలుమీద మితిలేని నమ్మకమేకాని మంత్రిగారి హితవసలుపడవు. మంత్రి యెంతచెప్పుకొన్నా రాజుగారికి రాజ్యాంగవిషయాలపై మనసు మరలటంలేదు. జంభాలుడనే కపట మాంత్రికుడు తనకు కుడిభుజంగా రోజూ పూజాపునస్కారాలు సాగిస్తూ రాజుగారికి మరీ పిచ్చెక్కిస్తాడు. చంద్రయ్య తిన్నగా రాజుగారివద్దకు వచ్చి వయ్యారిభామ కథంతా చెప్తాడు వెంటనే రాజుగారు ప్రయాణానికి సిద్ధమై చంద్రయ్యను తనకు అతిధిగా గౌరవించమని మంత్రిగారికి ఉత్తర్వు జారీచేస్తాడు.

తల్లిలేనిపిల్ల ఒక్కగా నొక్కకూతురు; ముద్దు కన్నీళ్లు కాల్వలైపార మనకెందుకు నాన్నా యీ మాయలు మంత్రాలని మరీమరీ తండ్రికెంతో బ్రతిమాలుతుంది. రాజు

గారు పనేమిటా అంటూ కూతురికి ఒక తులసిమొక్క ఇచ్చి అది వాడకపోతే తన కేమీ అపాయము రాదనిచెప్పి తను ప్రయాణసన్నద్ధుడౌతాడు.

సముద్రయానం సాగుతుంది. పోగాపోగా ఒక ద్వీపంవద్దకు చేరారు. తుఫాను గల్లంతుతో ఓడ తపీమని తీరానికెళ్లి కొట్టుకుంటుంది. తీరమంతా కొండలమయం. ఇంకేముందీ ఓడ ముక్కలు ముక్కలు చెక్కలు చెక్కలూ. రాజుగారు, జంభాలుడూ విసిరిపడ్డారు ఒడ్డున. పడుతూలేస్తూ బయల్దేరారు, దూరాన పెద్దకోటలాంటిది కనిపిస్తూ వుంటే అదే మాయాశంకరుని తీర్మానించేసుకొని పోతూవుండగా దారిలో ధింధిం అనే ముసలమ్మ ఎదురై తనవెంట వారిని తీసుకువెడుతుంది.

ధింధింకు ఒక్కటే ఒక్కకూతురు. పేరు తార. ఆద్వీపంలో దిక్కూ మొక్కూ లేకుండా జీవితం సాగిస్తున్నారు. ధింధిం రాజా వాలకాన్ని క్షణంలో తెల్సుకుంది. వీడెవడో పిచ్చి రాజు వలె—వీడికితగ్గ మిత్రుడీ జంభాలుడు. వీళ్లను తనవలలో సులువుగా వేసుకోవచ్చునని నిశ్చయించుకుంటుంది. కూతురు తారదగ్గరకొచ్చి బలవంతపెట్టి ఒక కపటనాటకం ఆడటానికి ఒప్పించింది. తరువాత తార వయ్యారిభామగా మారింది. ఆమె మెడలోని రాళ్లపతకం గారుడమణిగా తయారైంది. ధింధిం అపసోపాలుపడుతూ రాజుగారి దగ్గరకొచ్చి వయ్యారిభామకు తగిన వరుడవు నీవేనంటూ ఒక పాచిక విసుర్తుంది. రాజు బోల్తాపడతాడు. వయ్యారిభామ నిజంగా మాయారాణనే అనుకుంటాడు. వాళ్లను వెంటతీసుకొని తనరాజ్యానికి బయలుదేరుతాడు.

దారిలో మళ్లీ తుఫాను. ఆ తుఫాను భీభత్సంలో ఓడ మునిగిపోయేటంత ప్రమాదం సంభవిస్తుంది, ఇటు ఇంటివద్ద రాకుమార్తె సుధ జాగ్రత్తగా పెంచుతున్న తులసిమొక్క వాడిపోవటంచేత రాజుగారు మరణించారన్న కలవరం హెచ్చయింది. సుధ ఏడుస్తూ తులసిమొక్కదగ్గర దీనంగా పడుంటుంది. ఇంతలో రాజుగారు మాయారాణి సమేతంగా నగరు వాకిటకు వచ్చారన్న వార్త చెలికత్తెలవల్ల విన్న సుధ పట్టరాని ఆనందంతో నాన్న కెదురు పరుగెడుతుంది.

రాజుగారు ఊళ్లోలేని సమయంలో సుధ చంద్రయ్యను గురించి వినడం చంద్రయ్య సుధనుగురించి వినడం, వీళ్లిద్దరూ కొండమీద గుడివద్ద ఒకరినొకరు చూసుకోవడం ఆ చూపులలోనే పరస్పర ప్రేమ వారి హృదయాల్లో నాటుకోవడం ఆనాటి నుంచీ ఆ ప్రేమజీవులిద్దరూ ఆలయానికి వెనుకగాయున్న జలపాతంవద్ద అన్యోన్యంగా మనసులు కలుపుకుంటూ మైమరచి కాలం గడుపుతూ రాజుగారు వయ్యారిభామతో మరలివస్తే పెళ్లిచేసుకుని సుఖపడదామని ఎదురుచూపులు చూస్తున్న నూతన ప్రియులకు [illegible] రాజుగారు రానేరావటం.

తనుపరి రాజుగారు వయ్యారిభామను పట్టపురాణిని చేయాలని సంకల్పించటం, మాయలూ మంత్రాలూ నమ్మని మంత్రిగారు వయ్యారిభామ మణిప్రభావాన్ని నిరూపిస్తేనే గాని ఆమెను రాణిగా చేయటానికి ప్రజలు ఒతరామూ ఒప్పుకోరని మొండిపట్టు పట్టటం. మాటవరుకు పరిహాసంగా వయ్యారిభామ "మంత్రాలు పెట్టుకుంటే మంత్రులు ఎకతారటయ్యా రాజులకీనాడు కూడాను" అని మంత్రికి హేళనగా సమాధానం చెప్తుంది. రాజుగారు మాటందుకొని "కావాలంటే రేపు మన నగరిలో వంటలు మాన్పించు చూద్దాంగాని మన వయ్యారిభామ మంత్రశక్తి" అంటాడు. మంత్రికూడా సరేనంటాడు.

లేనిపోని కష్టం కొనితెచ్చుకున్నామని తార తల్లడిల్లిపోతుంది. తల్లి ధింధిం ఊరడించి నేనుండగా నీకేమీ భయంలేదు లెమ్మని వారిస్తుంది. ఐనా నిజంచెప్పి ఈ బాధ అన్నీ లేకుండా తప్పించుకుందామని అనుకోనంది తార. నిజంచెప్తే పీకలుపోతాయే అని ధింధిం అడ్డుపడి వెంటనే ఉపాయం ఆలోచిస్తుంది. అర్ధరాత్రి రహస్యంగా వంట అన్నీ వండించటానికి ఏర్పాటు చేస్తుంది. వంటలన్నీ సక్రమంగా పూర్తికానిచ్చి వంటవాణ్ణి స్వర్గానికి సాగనంపుతుంది ధింధిం.

వయ్యారిభామ మణిప్రభావంతో వంటలు తయారైనట్లు విదితమైనా అయింది. మంత్రిగారు ఒప్పుకోక తప్పలేదు. అకస్మాత్తుగా వంటవాడు చావటమేమిటా అని అతనిమనస్సులో కలత వేస్తూనేవుంది. కాని జిత్తులమారి ధింధిం మంత్రాల పరీక్షలో ఇలాంటి ప్రమాదాలు తప్పవని సర్దిచెప్పి ఎలాగైతేనేం వయ్యారిభామవద్ద మంత్రశక్తి వున్నట్లు తీర్మానించబడుతుంది.

మరుసటిరోజు నిండుకొలువులో రాజుగారు వయ్యారిభామను పట్టపురాణిగా ప్రకటిస్తారు. చంద్రయ్య రాజుగారిని తనకిచ్చిన వాగ్దానం చెల్లించమంటాడు. తార కిదే మొట్టమొదటిసారి చంద్రుని చూడటం ఆ తొలిచూపులోనే అతనిమీద ఆమె మనసు ప్రసరిస్తుంది.

చంద్రయ్యకు సుధనిచ్చి వివాహంచేయడానికి మహారాజులుంగారు సమ్మతిస్తారు. మంత్రి అడ్డుపడ్డాడు. వయ్యారిభామ సంగతితెలియకళ్లా తెలిసిందని ప్రశ్నిస్తాడు. "మీ సైనికుడే చెప్పాడని, వయ్యారిభామ శాపంవల్ల తలపగిలి చచ్చాడంటాడు" చంద్రయ్య. తను సైనికుణ్ణి చంపి యీరహస్యం తెలుసుకున్నాడని చంద్రయ్యమీద నేరం మోపబడుతుంది. మంత్రిగారు రాతని నిర్బంధంలో పెట్టమనడంతోనే మామూలుగానే వుండనిమ్మని వయ్యారిభామ సిఫారసు చేస్తుంది.

ఈ సుధా చంద్రులమధ్య విడరాని ప్రేమబంధం అల్లుకోవటం తారకు దుస్సహంగా ఉంటుంది. ఏలాగైనా చంద్రుని ప్రేమను పొందాలని తహతహలాడుతుంటుంది.

ఒకనాటి రాత్రి. చందూ సుధకోసం అంతఃపురంలోకి రహస్యంగా వస్తున్నాడని తెలిసి తనదాసి జల్లానంపి చందూను త్రోవతప్పించి తన శయనమందిరానికి రప్పించి ప్రేమాలాపనలతో అతనిసేతో దీనంగా బ్రతిమాలుతుంది. లాభంలేకపోతుంది. ఇంతలో నిద్రమేల్కొన్న రాజుగారిచ్చటికిరాగా సుధకోసం అంతఃపురంలో ప్రవేశించాడని చందూపై నేరారోపణ చేస్తుంది తార. ఐతే సుధనిచ్చి పెళ్లిచెయ్యటమే యీతనికి సరియైన శిక్షగా రాజుగారు ఉద్ఘాటిస్తారు.

ఎవడో దారినపోయే దానయ్యకు రాకుమార్తెనిచ్చి పెళ్ళిచేసి సింహాసనం మీద కూర్చోబెట్టడం మంత్రిగారి కంతగా నచ్చదు. ప్రజల సద్బోధించి తమ వ్యతిరేకతను రాజుగారికి తెలుపుతారు. పెళ్ళి ఆగిపోతుంది.

వయ్యారిభామ సంగతి చంద్రయ్యకు చెప్పిన సిపాయిమామయ్య దయ్యమై తిరుగుతున్నట్లు పట్టణమంతా పుకారుపుట్టింది. సిపాయిపెళ్ళాం వయ్యారిభామవద్దకొచ్చి తన భర్తను మనిషిని చేయమని మొరపెట్టుకు ఏడుస్తుంది.

అర్ధరాత్రివేళ సిపాయిమామయ్య వయ్యారిభామ దగ్గరకురాగా సుధను చంపివేసి కనిపించకుండా చేస్తేగాని నిన్ను మనిషిని చేస్తానని వయ్యారిభామ ఆజ్ఞాపించింది. సిపాయి సరేనన్నాడు.

మరునాడు తెల్లవారగానే సుధ కనబడటంలేదని నగరమంతా గగ్గోలు పుట్టింది. తప్పంతా చందూదేనంటూ తార నేరం మోపింది. క్షణంలో చందూను బంధించి తార సమక్షానికి తెచ్చారు. చందూ తాను నిర్దోషినన్నాడు. తారను తూలనాడాడు. అంత రాజుగారు ఉగ్రుడై చందూను ఖైదులో వేయండని ఉత్తర్వు జారీచేశాడు.

చందూపైనున్న మమకారాన్ని ఆపుకోలేక తార తిరిగి ఒంటరిగా చెరసాలకు వచ్చి చందూను ప్రతిమాలుకుంటుంది. తారపై అనుమానంగాయున్న మంత్రిగారు ఆ దేసమయానికి అక్కడకు వస్తాడు. తార కంఠంమార్చి "మాటలతో లొంగడు ఏలాంటి ఆపలైనా పెట్టి సుధసంగతి తెలుసుకోండని" ఘట్టిగాచెప్పి ఆచోటు వదలలేక పోలేక పోలేక వెళ్లిపోతుంది.

మంత్రిగారికి చందూ అంతా పూసగ్రుచ్చినట్లు విడమర్చి విన్నవిస్తాడు. తన అనుమానాలన్నీ నిజమైనందుకు మంత్రి ఆశ్చర్యంతో ఆలోచిస్తూ తోటలోకివస్తే దయ్యం సిపాయి ఎదురై సుధ సంగతికూడా చెప్పేస్తాడు. వెంటనే మంత్రిగారు సిపాయిలను పంపించి సుధకోసం కొండలోయలంతా వెదికిస్తాడు. లాభంలేకపోయింది.

సుధకోసం మందమెక్కిన రాజుకు ఏదిక్కూ తోచక నీ మణిప్రభావంతో నా కూతుర్ని దక్కించమని తానెంతో ప్రతిమాలుకుంటాడు. సరేనని తారొక తమాషా చేస్తుంది. రాజుగారిని కళ్ళుమూసుకోమని, అతడు చూస్తూవుండగనే మణినితీసి ఒక బల్లపైపెట్టి తాను చాటుకుపోయి దాగిచూస్తుంది. పుత్రికా వియోగదుఃఖంలో మునిగియున్న రాజా ఆతృతపట్టలేక ఆమణినితీసి నెత్తిపైపెట్టుకొని తననోటికి వచ్చిన పిచ్చి మంత్రాలన్నీ వల్లిస్తాడు. మణిపలకదు. 'అమ్మయ్యో! ఇంకేముంది! మీరు తాకబట్టి నామణిప్రభావం పోయిందని తార నమ్మిస్తుంది.

ఎక్కడో దిక్కులేనిచోట విడిచిపెట్టబడ్డ సుధ నానాకష్టాలుపడి నగరు చేరుతుంది. వెన్నెలలో తారాసమేతంగా కూర్చొనివున్న రాజుగారిని దూరంనుంచి చూచి "నాన్నా" అంటూ పరుగిడుతుంది సుధ. ఇదేదో దెయ్యమని భయపడతాడు రాజా. తారసైగను గ్రహించి ఢింఢిం వెంటనే సుధను ఈడ్చుకపోయి ఒక రహస్య మందిరంలో దాస్తుంది. ఢింఢిం రాజుగారి దగ్గరకొచ్చి స్వప్నానుభవమంటూ ఒక చిన్నకథచెప్పి రాజును బోల్తాకొట్టిస్తుంది. మణికి కూతుర్ని బలియిస్తానని మొక్కుకుంటే ఎక్కడవున్నా సరే సుధ వెంటనే వచ్చేస్తుంది. సుధను బలియిచ్చి మణిప్రభావం సంపాదించామా ఆమణి ప్రభావంతో నేతిరిగి సుధను బ్రతికించుకోవచ్చునని రాజుకునచ్చచెప్తారు. రాజు సరేనంటాడు.

రాజుచేత్తో సుధను వధింపజేసి ఆ రాజును కాస్తా తాను ముగింపు చేస్తానని ఢింఢిం తీర్మానించింది.

అక్కడో సుధతో రహస్యంగా నిన్ను 'చందూకిచ్చి పెళ్లిజేస్తామని చెప్పి ఆశలు జూపింది. ఒకవైపున బలికి ఏర్పాట్లు జరుగుతున్నై. రాత్రి రెండుఝాములకు మాహూర్తం. చందూ జైలులోనే పడున్నాడు? ఏ పాప మెరుగని అమాయిక పసికందు సుధ ఆహుతికాబోతుంది. ఆమె ప్రాణాన్ని రక్షించే దిక్కులేదా? కల్లాకపట మెరుంగని అమాయికపు పిచ్చిరాజును మంత్రాలు మాయలపేరుతో నమ్మించి గొంతులుకోయ పన్నుకట్టిన ఢింఢిం వయారిభామల కపటనాటకం నిరాఘాటంగా సాగవలసిందేనంటారో, కాదంటారో? నిజంగెలిచేమార్గం వుందంటారో లేదంటారో మిగతా కథ మా వెండితెరపై జూచి మీ ప్రేక్షకులే నిర్ణయించండి.

మంగళం •

# వయూరి భామ

## పాటలు

రాగము రానీయవే అను
రాగము రానీయవే
శివరంజని-నా సేవలుగొని అను
రాగము రానీయవే......

ఆదమరచే బంగరు రూపున
అన్నెము పున్నెము అన్నీ నీవై
కోరిన కోర్కెలు తీర్పగ కొమ్మల
కొంగు బంగరై వెలసిన తల్లీ...రాగము॥

గండు కోయిల గదిమిన ఉలికే
ఎండ పొడే కడ గన్నుల చూడని
కన్నియ నోచిన నోముల ఉలకువ
నీవే కామితి కల్పః వల్లీ





★ నాగేశ్వరరావు    వరలక్ష్మి ★

రాగము రానీయవే-శివరంజని
నా సేవలుగొని అనురాగము
రానీయవే॥

(సముద్రాల)

హాయిగా హాయిగా
జీవితమె చేదుగా
హాయిగా-హాయిగా
వయసుతో సొగసుతో
వలపు మొలకలెత్తగా
హాయిగా హాయిగా...
రాడుగా ఏ రాజు రాగమెరిగి
ఏలగా జంటకై ఒంటరిగా
జాలి చూపులాయెగా
హాయిగా హాయిగా...

(ఆత్రేయ)





మన బ్రతుకే నందనమే మనోరమణా తరింతుముగా
సుధామయ మాధురిలో మురిసీ...
దైవమె తానై ఎదురాయె చనవాయె
తీయని కోరిక చేరగదీసె హాయిగ
మాయని వెన్నెలగాసె। కనుదోయికి పండువు జేసె
పురాతపమే వరమ్మాయి రాజిలుగ కలగా... ॥మన॥

అందము చిందెడు దీవెనవోయి ఆమనివోయి
ఆమని కోయిల పాటల హాయిని సీటువు నీవే
వలపుల వన్నెలు చిన్నెలు నీవే నీ సరి భామను నేనే
వన్నెలు వయారివి నీవే, ఈ సుఖజీవనమే వినోదముగా
విలాసముగా చెలువారునుగా మన బ్రతుకే నందనమే-మనోరమణ
తరింతుముగా సుధామయ మాధురిలో
మురిసీ...మన బ్రతుకే॥

(సముద్రాల)

పాడినపాట ఆడిన ఆట
ఫలించెనోయి రాజా
తరించినానోయ్ రాజా॥
పాడినపాట ఆడినఆట
ఫలించెనోయి రాజా
తరించినానోయి రాజా-నే
తరించినానోయి రాజా
కనులుమురిసె మన
మనసు కలిసె నవమదనా
ఆడని దేర గైకొనరా-॥కనులు॥



అనిమిషానందమింతేనురా అనిమిషానందమింతేనురా ॥పాడిన॥
రాగములీగతి సాగునులే,ఏ యెడ నిన్నడ బాయనులే- రాగము॥
అనువు దెలిసి పలుకులాడేర, తలపు లీడేర - లాలించి పాలించి
ఆడింతురా... పాడినపాట ఆడినఆట
ఫలించెనోయి రాజా- తరించినానోయి రాజా॥

(సముద్రాల)

దారులు కాచేటి రాజా...ఓ దారులుకాచేటి రాజా
దరికీ రావోయి రాజా...నా దరికీ రావోయి రాజా...ఓ
దారులు కాచేటి రాజా॥ పువ్వుల జంపాల
వయ్యారాల నవ్వులో జవ్వని చిక్కేను రారా... పువ్వుల॥
వేడుకతీరా విలాసాల తేలగా
వేడుకతీరా విలాసాల తేలగా
వేళ రావోయి రావోయి దారులు కాచేటి రాజా...ఓ
రాజా... తొలకరి మెరుపల్లె
కులికేను కానరా చూపున చూపందుకోరా
రావులు మానీ మహరాజు తీరునా
రార నన్నేలు నారాజా దారులు కాచేటి రాజా
దరికీరావోయిరాజాదారులుకాచేటి రాజా... ॥(సముద్రాల)

ఓహో... దేవీ...
మారాడవే నా దేవీ...
ఓహో దేవీ ఓహో దేవీ
మారాడవే-నా దేవీ...॥
దూరము కానేలో
దేవీ... దేవీ...
ఏకాకి తనమ్ము
భరియింపగ లేనే
ఓహో దేవీ దేవీ।
ఈవిధాన వేరులయే
మాయలవేమో
దీవనైన దేవతయే ఓరువలేదో
ఈ వియోగము ఎలాసహింతునే
ఈ వియోగము ఎలాసహింతునే
కంటిపాప పోనవునా కన్నెడబాపి
కంటిపాప పోనవునా కన్నెడబాపి





పండు వెన్నెలే మండు వేసగా
అమృత భాండమే అగ్నిగోళమా...
పండు వెన్నెలే మండు వేసిగా
అమృత భాండమే అగ్నిగోళమా...॥ (సముద్రాల)

ఎన్నితరాల పున్నెము
మహేశ్వరి పిల్చిన పల్కుతల్లి నా
కన్నుల పండువైన వరము
గా దయచేసెనో ఈడు జోడుగా
నున్న మనోజ్ఞమూర్తి ఆత
డ్రోర్మికి మించిన కూర్మి పండెగా
వెన్నెల కన్నుమూత పడు
వేళకు నాజత చేరువాడటే॥
వికసించెనే జాజి విరులన్ని వేణిలో
వెదకునే నా మనసు మోమెల్ల కన్నులై
తారలల్లిన మల్లె పందిళ్ళ జాడ॥
దయసేయు నాపాలి దైవ మీ వేళ.
వికసించెనే జాజి విరులన్ని వేణిలో... (సముద్రాల)

చివురుకొమ్మా
పొదుగమ్మను కూడి
ఆడెనేమో గుసగుసలూ
ముసి ముసి నవ్వుల ననుజూచి
మొగము చాటు చేసెనే
చిరిగొమ్మా...
ఏల నే-ఏలనే
నేడిటు లేలనే
ఎన్నడెరుగని
చిన్నెలు దోచే-ఏలనే॥
తెర విడని భావాలు
ఏవో తెలియని అనుభవాలు



తెరలు తెరలుగా తరలెనే
కొమ్మ కొమ్మకో కోటి వసంతులు
కొలువైయున్నా రేలనే
కొదమ తుమ్మెదల కోలాహలమూ
కోలహలమూ కలకల మేమే-॥
గిలిగా చక్కిలి గిలిగా
కలగా మది గుబులు గుబులుగా
పులకరించె నేమే కదల నీ కాలిమువ్వ
గల గలగా ఏలనే...॥ (సముద్రాల)

రావయ్యా అయ్యా రావయ్యా...
రాగదయ్యా సాగవయ్యా రాయడా వలరాయడా
రావయ్యా॥ కన్నెకుమారి సన్నిధిలో
కన్నూ కన్నూ కలిసిందీ కన్నూ కన్నూ కలిసిందీ
చూసీ చూడకముందే చూసీ చూడకముందే
చుట్టరికం తెలిసిందీ చుట్టరికం తెలిసిందీ ॥రావయ్యా॥
విందుకురమ్మని వేడుకపడితే-వేడుకపడితే
వెనకా ముందూ యోచిస్తావేం వెనకా ముందూ యోచిస్తావేం
తిరుగులు మరుగులు వివరించాలా
తిరుగులు మరుగులు వివరించాలా
తెలిసిన మగరాయడివే-రావయ్యా॥
కొలువిమ్మని తనువిమ్మని
కోరినదోయి-చెలీ కోరినదోయి-
అవునవక కాదనక
బిగువులేలోయ్ సరి బిరుదు కాదోయ్
మానములు చాలునయా ఆదరించి
మామనవీ ఆలకించి రావయ్యా
ఆదరించి మామనవీ
ఆలకించి రావయ్యా రావయ్యా-అయ్యా
రాగదయ్యా సాగవయ్యా
రాయడా వలరాయడా॥ (సముద్రాల)

# వయారి భామ

## టెక్నీషియన్లు

| | | |
|---|---|---|
| డైరెక్షన్ | ... | పి. సుబ్బారావు |
| ప్రొడ్యూసర్లు | .... | యస్. లక్ష్మీనారాయణ<br>పి. సుబ్బారావు |
| కధ, మాటలు | ... | ఆత్రేయ, చంద్రకాంత్ |
| పాటలు | ... | సముద్రాల, ఆత్రేయ |
| స్క్రీన్‌ప్లే | .... | పి. సుబ్బారావు |
| సంగీతం | ... | రాజేశ్వరరావు |
| కెమెరా | ... | అజయకార్, పంచూచౌదరి |
| సౌండ్ | ... | బాణీదత్, రామచంద్రన్,<br>రామస్వామి |
| ఆర్టు | ... | సి. హెచ్. ఇ. ప్రసాద్<br>బరేన్‌నాగ్ |
| స్టిల్సు | ... | నగరాజారావు |
| మేకప్ | ... | మంగయ్య |
| వయారిభామ మేకప్ & హేర్‌స్టయిల్ | ... | గోస్వామి |
| ఎడిటింగు | ... | సూర్య – రామకృష్ణ |
| స్టుడియో | ... | నరసూస్ |

శ్రీ సీతారామాంజనేయ ప్రింటింగు ప్రెస్, విజయవాడ-1.

